కర్నూలు | నంద్యాల వార్త

6 ఫిబ్రవరి 2023 | సోమవారం | పేజీలు 4

# నేర నివారణే లక్ష్యం..!

: శాంతి భద్రతపై ప్రత్యేక దృష్టి..
: కర్నూలు ను సేఫ్ సిటిగా తీర్చిదిద్దడమే లక్ష్యం..
: కర్నూలు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్..

**కర్నూలు క్రైమ్, ఫిబ్రవరి, 05, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని బహిరంగంగా మద్యం సేవించే వారిపై మరియు మద్యం సేవించి వాహానాలు నడిపే వారిపై మరియు అనుమానస్పద వ్యక్తులు పై పోలీసులు గట్టి నిఘా పెట్టాలని తెలియజేశారు. కర్నూలు న్యాయ రాజధాని కాబోతున్నదని పట్టణ పరిధి పెరిగిపోతుండడంతో ప్రజల్లో భద్రత భావాన్ని పెంపోందించేందుకు ప్రశాంతవాతవరణం కల్పించే దిశగా కర్నూలు సేఫ్ సిటి లక్ష్యంలో భాగంగా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ కర్నూలు సిటి రాత్రి గస్తీ ని 8 సెక్టర్లుగా విభజించారు. రాత్రి పెట్రోలింగ్ గస్తీ ని పటిష్టం చేశారు. అత్యవసరమైతే తప్ప అర్థరాత్రి వేళల్లో అనవసరంగా రోడ్ల పై తిరగకూడదని యువతను హెచ్చరిస్తున్నారు. ఈ 8 సెక్టార్లలో 6 మంది ఎస్సైలు ఇద్దరు సిఐలు డిఎస్పీలు స్థాయి అధికారులు రాత్రి గస్తీ ని పర్యవేక్షిస్తున్నారు. కర్నూలు పట్టణంలో ని కర్నూలు 1 టౌన్, 2టౌన్, 3టౌన్ 4టౌన్ తాలుకా పోలీసుస్టేషన్ ఆయా పోలీసుస్టేషన్‌ల పరిధులలో 40 రూట్ మొబైల్ గస్తీ వాహానాలను ఏర్పాటు చేశారు. మొత్తం 40 గస్తీ వాహానాలు ఇందులో 8 ఫోర్ వీలర్స్ 32 టూ వీలర్స్. 2022 ఆగష్టు 21 నుండి 2023 ఫిబ్రవరి 4వ తేది వరకు రాత్రి పెట్రోలింగ్ గస్తీ విధులలో పోలీసులు తీసుకున్న చర్యలు బహిరంగంగా ఒపెన్ డ్రింక్ మద్య పానం సేవించిన 4,322 మందిని అరెస్టు చేసి కేసులు నమోదు చేశారు. డ్రంకన్ అండ్ డ్రైవ్ కింద మందిని అదుపులోకి తీసుకున్నారు. 486 మంది అనుమానితులను రాత్రి పూట గస్తీలో గుర్తించి పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. 2,954 సెల్ ఫోన్లు 1 సైకిల్ 70 టూవీలర్స్ 23 ఆటోలు 5 కార్లు



స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యఉద్దేశ్యం ప్రజల్లో భద్రతా భావం పెంపోందించేందుకు. ప్రజల కోసం కర్నూలు పోలీసులు ఉన్నారనేభద్రత భావాన్ని ప్రజల్లో పెంపోదించేందుకు జిల్లా ఎస్పీ సిద్దార్త ఖౌవళ సత్పలితాలిస్తున్నాయి. రాత్రి పూట దొంగతనాలు అల్లర్లు గొడవలు జరగకుండా కారణం లేకుండా రాత్రి వేళ తిరిగే ఆకతాయిల పై మద్యం సేవించి వాహానాలు నడిపే వారి పై చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి వేళల్లో తిరిగే అనుమానస్పద వ్యక్తులను విచారిస్తూ ప్రతి వాహానాన్ని కుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు అక్రమాలు అసాంఘిక...

2లో



# నిర్మాణంలో అధికారుల, నాయకుల పురోగతి..!

**ఆదోని, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

. బేస్‌మెంట్ లెవల్ మూడు అడుగులు పైకప్పు వరకు 10అడుగులు సుమారు దాదాపు 13అడుగులు ఇనుములేకుండా ఇల్లు నిర్మాణం చేపడితే ఆ నిర్మాణం నిలబడగలదా..? వాతావరణంలో మార్పు చెంది ఓ మోస్తారు వర్షం వస్తే నిలకడగా ఉండగలదా..? అని ఏ అధికారికి లేదా పాలకులకు తెలియకపోవడం శోచనీయం. వాలంటరీ నుండి కలెక్టర్ వరకు ప్రతి వారినికో..నెలకోసారో..పై నుంచి కిందవరకు సమీక్షలు, పురోగతి కార్యక్రమాలు చేపడుతున్నా జగనన్న కాలనీ మాత్రం నిర్మాణంలో అధోగతి పాలైందనడానికి నిదర్శనమని చెప్పొచ్చు. లబ్దిదారులకు ఇంత నాసీరకమైన ఇళ్ల నిర్మాణం చేపడుతుందనడానికి కొందరి చేతివాటానికైనా నిదర్శనం అయ్యుండాలి..? లేక నిర్లక్ష్యమైనా అయ్యుండాలి..? మొత్తానికి అయితే మనం ఒకటి మాత్రం చెప్పకనేచెప్పొచ్చు ఈ



2లో

ఇళ్ల నిర్మాణాల్లో ఎవరికి ఎంత ముట్టిందనేది ఆ చిదంబరుడికే ఎరుక..? ఇదేకాక జగనన్న కాలనీకి సంబంధించిన లబ్దిదారులందరి బ్యాంకు అకౌంట్‌లు ఐసిఐసిఐ బ్యాంక్ లోనే జీరో ఖాతాలు తెరిపించడంలో అంతర్యం ఏమిటన్నది ఓ అంతుచిక్కని ప్రశ్న..? జగనన్న కాలనీలో లబ్దిదారులు మాత్రం అన్న వచ్చాడు.. సొంత స్థలం ఇచ్చాడు..ఇల్లు కూడా నిర్మాస్తున్నాడని.. గాల్లో మేడలు కట్టుకునే లోగా.. అధికారులు, గుత్తేదారుడే నిజంగానే గాల్లో మేడలు కట్టించేశారని వాపోతున్నారు. అధికారులు, పాలకుల చేతివాటానికో.. లేక నిర్లక్ష్యం వలనో సొంతింటికల కలగానే మిగిలిపోతుందేమోనని వైసిపి ప్రభుత్వ పని తీరు పట్ల లబ్దిదారులు మండి పడుతున్నారు. ఇప్పటికైనా పైస్థాయి అధికారులు, పాలకులు ప్రజాధనంతో నిర్మిస్తున్న జగనన్న కాలనీపై దృష్టిసారించి మొదటి దశలోనే ఉన్న ఇళ్ల నిర్మాణాలను నాణ్యతతో నిర్మించాలని లబ్దిదారులు కోరుకుంటున్నారు.

**మండగిరి పంచాయతీ జగనన్న కాలనీలో లబ్దిదారులకు మొదటి విడతగా 5వేలకు పైగా ఇళ్ల నిర్మాణ పనులు సంబంధిత జేయన్‌ఆర్ కాంట్రాక్టర్ నిర్మిస్తున్నారని ప్రభాతవార్తలో శనివారం (జగనన్న ఇల్లులు..గాల్లో మేడలు..) అనే కథనం ద్వారా పాలకులందరికి తెలిసిన విషయమే..**

ఈ ఇళ్ల నిర్మాణంలో అధికారులు,నాయకులు గుత్తేదారుల వలన జగనన్న ఇల్లు పురోగతి అటుంచి నాణ్యతకు తూట్లు పొడిచి అధోగతి పాలైందని చెప్పొచ్చు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం కొరకు 484కిలోల ఇనుము, 90బస్తాల సిమెంటు అందిస్తుంటే అందులోంచి కోతలు, కొసరు తీసి వారి సొంత ఖజానా నింపుకోవడానికి మూడు సిమెంటు బస్తాలు..ఆరు కడ్డీలుగా.. గుత్తేదారులు నిర్మాణం చేపట్టి ప్రతి పేదవాడికి సొంత గూడు అన్న జగనన్న ఆశయాలు, ఆలోచనలకు తూట్లు పొడుస్తున్నారని చెప్పొచ్చు. ఇళ్ల నిర్మాణం ఆగర్ల ద్వారా పనులు జరిపి కేవలం ప్లింత్ భీమ్ వరకే కడ్డీలతో పనులు చేయిస్తున్నారు. ఇదేంటి పైకప్పు వరకు పిల్లర్లు తీసుకువచ్చి స్లాప్ వేయాలి కదా అని అడిగే అధికార నాధుడే కరువయ్యారా అంటే అవుననే చెప్పొచ్చు. భూమి లెవల్ మీద ప్లింత్ భీమ్ 9ఇంచుల వరకు కడ్డీలు తప్పితే తరువాత నేరుగా పైకప్పు (స్లాబ్)కి మాత్రమే గుత్తేదారులు ఇనుము వాడతారని స్పష్టంగా నిర్మాణం చేపడుతున్నా అధికార,పాలకుల కళ్లముందు నాణ్యతకు తిలోదకాలిచ్చి నాసిరకంగా నిర్మాణ పనులు చేపడుతున్నా ఏ ఒక్కరు గొంతెత్తి మాట్లాడకపోగా బిల్లులు ఆమోద పరిచి పైస్థాయి అధికారులకు, నాయకులకు కాంతి చిత్రాల ద్వారా సమాచారం పంపిస్తూ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని గొప్పలు చెప్పుకుంటున్నారు

# ఇది అంతం కాదు.. ఆరంభం..!



- ఇంతటితో ఆగదు
- చేతకాని ఎమ్మెల్యే.. అవాస్తవాలు మాట్లాడుతున్నావ్..
- ఆధారాలు, అడంగల్, ఇసి, ఆర్డీఓ ఉత్తర్వులు చూపిస్తున్నాను
- నీవు దొంగ రవిచంద్రకిశోర్‌రెడ్డివి అంటున్నా?
- మాజీ మంత్రి అఖీల ప్రియ,

**నంద్యాల ఎమ్మెల్యే శిల్పా ఇచ్చిన వివరణకు కౌంటర్ అటాక్..!**

2లో

**కర్నూలు విద్య,, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:** గత నాలుగు రోజులుగా నంద్యాలలో వైసీపీ, టిడిపి నాయకుల మధ్య మాటలజోరు ఒకరిపై ఒకరు ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకుంటూ రాజకీయాన్ని రసవత్తరంగా చేశారు. మొదట్లో నంద్యాల ఎమ్మెల్యే రవి చంద్రకిశోర్‌రెడ్డి మార్కెట్‌యార్డు ప్రమాణస్వీకారలంలో భూమా కుటుంబంపై అరోపణలు చేశారు. ఆ మరుసటిరోజే మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ నంద్యాల్లో విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే శిల్పాపై అవినీతి అరోపణలు రుజువుచేస్తాను ఈనెల 4న నంద్యాల్లో గాంధీచౌక్ సెంటర్‌లో అధారాలతో సహ నీవు రావాలంటూ సవాల్ విసిరారు. 4వ తేది ఆళ్లగడ్డలోనే 200 మంది పోలీసులతో 30యాక్టు ఉందని హౌస్ అరెస్టు చేశారు. అనంతరం విలేఖరుల సమావేశంలో ఆధారాలతో శిల్పా రవిపై విలేఖరుల సమావేశం నిర్వహించారు. తిరిగి ఆదివారం నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి భూమా అఖీల ప్రియ చేసిన అరోపణలకు ప్రత్యారోపణలు చేస్తు అనేక ఆరోపణలు చేశారు. అందులో భూమా అఖీల ప్రియ కాదు మద్దూరు అఖీలప్రియ అంటూ సంబోధించారు. ఆళ్లగడ్డ శివారులోని కందుకూ రులో 200 ఎకరాలు కారుచౌకగా కొనలేదా అంటూ ప్రశ్నించారు. నా ఆస్తులను రూ.200 కోట్లకు కొనడం కాదు ముందుగా నీ ఇంటిముందు ధర్నా చేస్తున్న బంధువులకు పైకం చెల్లించు, విజయాడైరీకి చెల్లించాల్సిన రూ.1.40 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో తెల్చుకుందాం రా అంటూ సవాల్ విసిరారు. దీనికి కర్నూలులో మాజీ మంత్రి అఖీల ప్రియ ఆదివారం ఘాటైన వివరణ ఇచ్చారు. ఎమ్మెల్యే శిల్పాను చేతకానీ దద్దమ్మవంటూ సంబోధించారు. మనిషివేనా, కడుపుకు అన్నం తినుంటున్నావా? చదవడం రాదా నీకు అంటూ ప్రశ్నించారు. పిచ్చిపట్టినట్లు మాట్లాడుతున్నావ్ ప్రజలకు సంబంధించిన మాటలే నేను మాట్లాడేది. నేను అడిగిన ప్రశ్నలకు నేను చూపించిన అధారాలకు సమాధానం నీవు సూటిగా చెప్పకుండా తప్పించుకునే విధానంతో తప్పుడు అవాస్తవాలు మాట్లాడుతున్నావ్ అని అరోపించారు. మీ నాన్నకంటే రెండు ఆకులు ఎక్కువ చదివావ్ అని పేర్కొన్నారు. నీవు కొన్నస్థలంలో కమర్షియల్ జోన్ పెట్టావ్ అన్నారు. భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డి రక్తం పంచుకొని పుట్టిన దానను నేను భూమా అఖీల ప్రియనే అన్నారు. మీఇంటిపేరు శింగారెడ్డి కానీ శిల్పా అని ఎందు వచ్చిందో తెలుసా అంటూ ప్రశ్నిస్తు దొంగ రవిచంద్రకిశోర్‌రెడ్డి అంటున్నారంటూ పేర్కొన్నారు. శిల్పా సహకార్ షాపులను ఒక్కొక్కదానికి రూ.2 వేలు అద్దె చెల్లిస్తున్నావ్ దానికి సమాధానం చెప్పకుండా ఏదేదో మాట్లాడుతున్నావ్, 10శాతం డిస్కౌంట్ ఇస్తున్నాను అంటున్నావ్ అది గొప్పనా, అన్ని వ్యాపార సంస్థలు ఇస్తున్నాయి అంటూ ఆర్టీఐ సేకరించిన సమాచారాన్ని చెప్పకుండా తప్పుడు సమాచారంతో మాట్లాడుతున్నావంటూ తెలిపారు. చాబోలులో 7 ఎకరాలు ఎస్సీలకు సంబంధించిన పొలాన్ని ప్రస్తుత ఎంపీ పోచా బ్రహ్మనందరెడ్డికి రిజిస్ట్రేషన్ చేయించారంటూ అది తప్పు అంటూ ఐఎఎస్ అఫీసరుగా ఉన్న అనాటి నంద్యాల ఆర్డీఓ వారి పొలాలను వారికి ఇవ్వాలని ఇచ్చిన ఉత్తర్వులను పత్రికా సమావేశంలో చూపించారు. రైతులు, మహిళల ..

# రోడ్డు పక్కనే.. ఎర్రమట్టి గుంతలు..!

- గుంతల సమీపంలోనే ప్రైవేట్ పాఠశాల
- జోరుగా సాగుతున్న ఎర్రమట్టి దందా
- పట్టించుకోని రెవిన్యూ అధికారులు
- మాకు సంబంధం లేదంటున్న ఆర్‌అండ్‌బి శాఖ
- విధ్యార్థులకు నష్టం జరిగితే ఎవరిది బాధ్యత



**మండల పరిధిలోని మాధవరం గ్రామం లో ఎర్రమట్టి దందా జోరుగా సాగుతోంది.పగలు,రాత్రి ఎప్పుడుపడితే అప్పుడు అక్రమార్కులు ఎర్రమట్టి దందా కొనసాగిస్తున్నారు.ఈ ఎర్రమట్టిని ఓ ట్రాక్టర్ రూ.1500 నుండి రూ.2000 వరకు అక్రమార్కులు విక్రయిస్తున్నారు. తద్వారా ఎర్రమట్టి దందాతో రూ.లక్షల సంపాదిస్తున్నారు.అయితే ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఈ ఎర్రమట్టి దందా సాగుతోంది. ముఖ్యంగా గ్రామంలోని తుంగభద్ర రోడ్డులో ఉన్న ఆర్‌అండ్‌బి రోడ్డు పక్కలోనే సుమారు పది అడుగుల లోతు వరకు ఎర్రమట్టిని తవ్వి వదిలేశారు.ఈ గుంతల సమీపంలోనే ఓ ప్రైవేట్ పాఠశాల ఉంది. ప్రతినిత్యం పాఠశాల విధ్యార్థులు రోడ్డుపైకి వస్తూ ఉంటారు.అనుకోకుండా విధ్యార్థులు ఈ గుంతలో పడితే బాధ్యత ఎవరిది అంటూ విధ్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.**

**మాధవరం(మంత్రాలయం), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** సుమారు అర కిలోమీటర్ వరకు ఈ ఎర్రమట్టి గు ంతలు ఉన్నాయి. గ్రామంలో నెల రోజుల నుండి జోరుగా ఎర్రమట్టి దందా సాగుతున్నా రెవిన్యూ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తెలిపారు. ఎర్రమట్టి, గరుసు లాంటివి విక్రయించాలంటే మొదటగా మైనింగ్, రెవిన్యూ అధికారుల అనుమతి తప్పకుండా తీసుకోవాలి. అయితే ఇక్కడ అటువంటి పద్దతులు పాటించడం లేదు. ఆర్‌అండ్ రోడ్డు పక్కనే ఎర్రమట్టి గుంతలు ఉంటే మాకు ఎటువంటి సంబంధం లేదంటూ ఆర్‌అండ్‌బి జెఈ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ఎ ండాకాలంలో అకాల వర్షాలు వచ్చి ఈ గుంతలలో నీరు నిండితే సమీపంలోని పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ఎర్రమట్టి అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అవినీతి అక్రమాలకు పాల్పడడం మానైజం కాదు

- వ్యాపారం చేశాం...సంపాదించుకున్నాం
- ఫ్యాక్షనిస్టుల కన్నా వ్యాపారులే చాల బెటర్
- మా హయాంలోనే నంద్యాల అభివృద్ధి
- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:** అవినీతి అక్రమాలు, దౌర్జన్యాలు, భూదందాలకు పాల్పడడం మా ఇంటా వంట లేదని కష్టపడి వ్యాపారం చేశాం దేవుడి దయ వల్ల తర తరాలకు సరిపడే అస్తిని సంపాదించుకున్నామని నంద్యాల శాసన సభ్యులు శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం తన స్వగృహంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్‌చైర్మన్‌లు గంగిశెట్టి శ్రీదర్, పాంషావలి తను అనుచర బృందంతో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫ్యాక్షనిజాన్ని పెంచిపోషించింది మీ కుటుంబం కాదా అని ప్రశ్నించారు. ఇవాళ ఫ్యాక్షనిస్టుల కన్నా వ్యాపారులే చాల బెటర్ అని స్పష్టం చేశారు. అవ్వుతలివారు భయపడతారు అనుకుంటే ఆది మీ పొరపాటేనని సూటిగా ప్రశ్నించారు. ఎప్పుడు ఏవరినైనా బెదిరిస్తు అంతుచుస్తానని చెప్పి భయభ్రాంతులకు గురిచేయడం అలవాటుగా మార్చుకున్నారని విమర్శించారు. మేం ఎంత దోచుకున్నామో, అవినీతి అక్రమాలకు పాల్పడ్డామో నంద్యాల జిల్లా వాసులకు తెలుసన్నారు. మీ పార్టు-1, పార్టు-2 సినిమా అట్టర్‌ఫ్లాప్ అయిందని యద్దేవా చేశారు. మీరు అరోపించినా ఒక్కదాంట్లో కూడ నిజం లేదని పరిజ్ఞానంతో తెలుపలేకపోతున్నామన్నారు. ప్రజాధా రాభిమానాలతో 2019 ఎన్నికల్లో 35 వేలకు పైగా ఓట్లతో భారీ విజయాన్ని ప్రజలు అందించారని తెలిపారు. ఇన్‌సైడ్‌ట్రేడింగ్ అంటూ మాట్లాడుతున్నారు రైతు నగర్‌లో ఉన్నభూములు 32 ఎకరాలు మాత్రమేనని అదికూడ 4, సెంట్లు, 5 సెంట్లు కలిసి కొన్నట్లు ప్రకటించారు. నాకు భూములు ఎక్కడున్నాయో తెల్చిచెప్పాలని చెప్పారు. మా నాన్న ఎమ్మెల్యే కాక ముందు అనగా ఆ భూములు కొన్నవి అని గుర్తుచేశారు. ఒక అలోచనతో విజన్‌తో అలోచించి కొన్నారు. ఇప్పుడు అవి రేట్లు వచ్చి పెరిగిపోయాయని తెలిపారు. హైదరాబాద్‌లో మేం కొన్న అస్తులు తక్కువ రేటుతో కొన్నాం ఇప్పుడు రెండింతలు పెరిగాయి. పైసా పైసా కూడబెట్టుకొని మా కష్టార్జిత ంతో కొన్నాం. మేం ఏవరిని బేదిరించి లాక్కోవడం లాంటి వ్యవహారం చేయలేదన్నారు. ఆళ్లగడ్డ కందుకూరు సమీపాన భూమా,



మీదేవుడిచ్చిన మామయ్య 200 ఎకరాలు, ఆర్టీసి బస్టాండ్‌ను వేరే ప్రాంతానికి తరలించింది మీరుకాదా అని అరోపించారు. మీరు సంపాదించిన భూములపై రక రకాల స్టోరీలున్నాయి. విప్పమంటే మీ చిట్టా విప్పుతానని సూటిగా ప్రశ్నించారు. ఆర్‌ఎఆర్‌ఎస్ భూములపై వాస్తవాలు మాట్లాడాలి తప్పా అవాస్తవాలు మాట్లాడరాదని సూచించారు. నంద్యాల చట్టుపట్టు ప్రాంతాల్లో ఇండస్ట్రీయల్ పెట్టాలని వస్తుందన్న వదంతులను ఎట్టి పరిస్థితుల్లో ఆ ప్రాంతంలో జరగనివ్వమని రైతులు అందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి చేసింది మాహయాంలోనే పడిపోయిన షాపులను కట్టించి ప్రజల కోసం శిల్పా సహకార్, పెస్టిసైడ్స్ సీడ్స్, శిల్పా సహకార్ బ్యాంకును ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళల కోసం జీరో శాతం వడ్డీలిస్తున్నామన్నారు. 20 సంవత్సరాలు మీ హస్తగతంలో మిల్క్‌డైరీ ఉంది అప్పుడు డైరీలో అధికనష్టంలో ఉండేదని మేం అధికారంలోకి వచ్చిన తరువాత మిల్క్‌డైరీ లాభాల బాట పట్టిందన్నారు. గాంధీచౌక్‌లో రభస, గలాటాలు సృష్టించి పబ్లిసిటి పెంచుకోవాలని చుస్తున్నావన్నారు. నీరు చెట్టు కార్యక్రమంలో కమిషన్లు ముట్టలేదని ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని తెలిపారు. ఇక్కడ రాజకీయం చేస్తే ఇక్కడ డిపాజిట్లు కూడరావు 2024 ఎన్నికల్లో నువ్వా, నేనా తేల్చుకుందాం రండి అని పేర్కొన్నారు. ప్రశాంతమైన నంద్యాలను లేనిపోని రాజకీయాలు చేస్తు ప్రశాంతతకు అటంకం కలిగించవద్దని హితువు పలికారు. మీ పార్టు-3 ఎన్నికల్లో ముగుస్తుంది. సమావేశంలో రాష్ట్ర హస్తకళ డైరెక్టరు సునీత అమృతరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 2024ఎన్నికల్లో బరిలో నిలిచేది నేనే.. గెలిచేది కూడా నేనే..!

**- కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్**



**కర్నూలు రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త**

2024ఎన్నికల్లో బరిలో నిలిచేది నేనే..గెలిచేది కూడా నేనే..అని కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ అన్నారు. ఆదివారం స్టాంటనపురంలో స్థానిక కార్యాలయం నందు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గంలో వరుసగా మూడోసారి వైసిపి పార్టీని గెలిపించుకుని హ్యాట్రిక్ విజయాన్ని జగనన్నకు కానుకగా ఇస్తానన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో దాదాపు 96గ్రామాలు మరియు మజార గ్రామాలు 33ఉన్నాయని గతంలో ఉన్న ఎమ్మెల్యేలు ఎవరు గ్రామాల్లో మజార గ్రామాల్లో పర్యటించలేదని కానీ జగనన్న ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి మూడుసంవత్సరాల నుండి దాదాపు ప్రతి గ్రామంలో సమస్యలు తెలుసుకునేందుకు ప్రతి గ్రామాన్ని తిరిగానన్నారు. 2014, 2019ఎన్నికల్లో భారీ మెజార్టీతో వైసిపి పార్టీ గెలుపొందిందని 2024ఎన్నికల్లో కూడా భారీ మెజార్టీతో గెలిచి కోడుమూరు నియోజకవర్గంలో వైసిపి జెండాను ఎగురవేస్తామన్నారు. ఉల్చాల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించినప్పుడు టిడిపి పార్టీ వారు నేను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఈ అసత్య ఆరోపణలపై నేను కోర్టుకు వెళ్లి ఈనాడు పత్రికపై పరువునష్టం దావా వేస్తానని ఎమ్మెల్యే సుధాకర్ అన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో రోడ్లు చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నాయని మన జగనన్న ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా అయిన తర్వాత గడూరు, కర్నూలు, కోడుమూరు మండలాల్లో గ్రామాలకు వెళ్లే రోడ్లను చాలావరకు పూర్తి చేశామన్నారు. కోడుమూరు నియోజకవర్గంలో వందకు వంద శాతం అభివృద్ధి జరిగిందని నేను చెప్పడం లేదని ఎన్నో ఏళ్లుగా అట్టడుగున ఉన్న ఈ నియోజకవర్గంలో ఒక్కొక్క సమస్యను తీరుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నానన్నారు. 70సం॥ల నుంచి కోడుమూరు నియోజకవర్గంలో ఉన్న నాయకులు కోడుమూరును అనేక సమస్యలకు నిలయంగా మార్చారని మన జగనన్న ప్రభుత్వంలో కోడుమూరు నియోజకవర్గానికి ఎన్నో కోట్ల నిధులు ఇచ్చి కోడుమూరును అభివృద్ధి బాటలోకి తీసుకొస్తున్నారన్నారు. కోడుమూరు, గూడూరు మండలాలకు బస్టాండ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది జగనన్న ప్రభుత్వమేనని నేను గర్వంగా చెబుతున్నానన్నారు. అసెంబ్లీ సమావేశాల టైంలో తప్ప మిగతా సమయంలో ఎప్పుడు నేను నియోజకవర్గంలో ఏదో ఒక గ్రామంలో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటానని తెలిపారు. కర్నూలు మండలంలో ఉల్చాల పెద్ద గ్రామమని దాదాపు 8వేల జనాభా ఉందని ఇక్కడ ఐదురోజుల నుండి గడప గడపకు నేను తిరుగుతున్నానని ఆయన అన్నారు. దాదాపు 20ఏళ్లుగా వైద్య వృత్తి చేస్తూ నేను ఉన్నానని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మీద అభిమానంతో జగన్‌మోహన్‌రెడ్డితో అడుగులు వేసి నేను నేడు వైద్య వృత్తిని వదిలేసి అంచెలంచెలుగా ఎమ్మెల్యే స్థాయికి ఎదిగానని ఆయన అన్నారు. ఉల్చాల గ్రామ సర్పంచ్ విద్యాసాగర్ మాట్లాడుతూ గ్రామంలో 14వార్డులలో దాదాపుగా 12వార్డుల్లో వైసిపి పార్టీ గెలిచి భారీ మెజార్టీతో సర్పంచ్‌గా గెలుపొందానన్నారు. 15ఏళ్ల నుండి నీళ్ల ట్యాంకు శిథిలావస్థలో ఉందని ఎప్పుడు అది పడిపోతుందో అని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నా ఏ ఒక్కరు పట్టించుకోలేదని దానిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి మేము శిథిలావస్థలో ఉన్న ట్యాంకును కూల్చివేశామని తెలిపారు. గ్రామంలో ఆర్‌బికె కేంద్రాలపైన కేసులు వేసి అభివృద్ధికి అడుగడుగునా అడ్డు పడుతున్నారన్నారు. కర్నూలు మండల మాజీ ఉపాధ్యక్షులు డి వాసు మాట్లాడుతూ టిడిపి వారు అడుగడుగునా ఉల్చాల గ్రామ అభివృద్ధికి అడ్డు పడుతున్నారని రాజకీయంగా ఎదుర్కొనలేక నాపై తప్పుడు అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఇది మంచిపద్దతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల వైస్ ఎంపిపి నెహెమ్యా, మండల జడ్‌పిటిసి ప్రసన్నకుమార్ తదితరులున్నారు.

# శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ..



**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి05, ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం దేవస్థానం గురువారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిసూ్తు అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది. ఆ తరువాత విశేషంగా అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్రనామపూజలు, స్వామివారికి సహస్రనామార్చన జరిపించబడింది. చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ, పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

# నేడు కలెక్టరేట్‌లో స్పందన..

**నంద్యాల, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం కలెక్టరేట్ కార్యాలయంలోని వైయస్‌ఆర్ సెంటనరీ హాల్‌లో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు డా. మనజీర్ జిలాని సామూన్ ఒకప్రకటలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్‌స్థాయిలో కూడ స్పందన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. వచ్చిన అర్జీదారులు దరఖాస్తులు తీసుకొని వారికి రసీదు ఇవ్వాలని సూచించారు. జిల్లా అధికారులు తమ తమ నివేదికలతో సమావేశానికి హాజరుకవాలని లబ్దిదారులు ఏవరైనా ఫిర్యాదుచేస్తే అప్పటికప్పుడు సమాధానం చెప్పగలిగే రిపోర్టు అధికారుల వద్ద ఉండాలని ఆయన సూచించారు. సమావేశానికి గైర్హాజరు కాకుండా సమయానికి సమావేశానికి హాజరుకావాలని ఆయన సూచించారు.

# నిర్మాణంలో అధికారుల, నాయకుల పురోగతి..!

**తరువాయి...**

**అనుకున్న స్థాయిలో నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశాం :- రవికుమార్,హౌసింగ్ డిఈ**

ఇళ్ల నిర్మాణాల గురించి హౌసింగ్ డిఈ రవికుమార్‌ను వివరణ కోరగా ఇళ్ల నిర్మాణంలో గుత్తేదారుడికి రోజుకు 50నుంచి 100ఇళ్ల వరకు అనుకున్న స్థాయిలో నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశాము. ఇక ఇంటి నాణ్యత విషయానికి వస్తే లబ్ధిదారులే సొంతిల్లు కట్టుకోగలిగితే ఎవరికి ఏ ఇబ్బందులు ఉండవు. అయినా మేము గుత్తేదారుడి ద్వార సాధ్యమైనంతవరకు



మంచిగానే ఇంటి నిర్మాణం చేయిస్తున్నాం. లబ్దిదారులు కూడా మీ సొంతిల్లు చూసుకోవడానికి రెండు, మూడురోజులకోసారి వచ్చి వెల్లండిఇ. ఈ ఇంటి వరకు అయితే ఎటువంటి ఇబ్బంది ఉండదు. భవిష్యత్తులో పైన ఇంకో రూం వేసుకోవాలంటేనే కష్టం అని తెలిపారు.

**మ్యాపింగ్ చేయడం వరకే మా భాద్యత : రఘునాథ్‌రెడ్డి, కమీషనర్**

జగనన్న కాలనీ గురించి చరవాణి ద్వారా కమీషనర్ రఘునాథ్‌రెడ్డిని వివరణ కోరగా మేము మొబిలైజ్ చేసి లబ్దిదారులెంతమంది అని తెలుసుకుని హౌసింగ్ శాఖలో మ్యాపింగ్ చేయడం వరకే మా భాద్యత. లబ్దిదారులను గుర్తించి డిపార్ట్‌మెంట్‌లతో మాట్లాడి మేము ఎప్పటికప్పుడు సూపర్‌వైజింగ్ మాత్రమే చేస్తాము. నిర్మాణాలకు సంబంధించి మొత్తం హౌసింగ్ అధికారులదే భాద్యత అని తెలిపారు.



## శివదీక్ష మాలాధారులకు అన్నదాన వితరణ

బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి5, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణం భానుముక్కల గ్రామం కొండపేటలో గల శ్రీ వీరభద్రస్వామి ఆలయం నందు ఆదివారం పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గాలి మద్దిలేటిరెడ్డి ఆయన సతీమణి గాలి మహాలక్ష్మిలు శివదీక్ష మాలాధారులకు అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం గురుస్వామి కె.మహేశ్వరరెడ్డి ఆధ్వరయంలో నిర్వహించడం జరిగింది. శివదీక్షస్వాములకు అన్నదాన వితరణ చేస్తే మహాపుణ్యం వస్తుందని అదే విధంగా పరమేశ్వరుడి కృపకటాక్షలు తమ పై ఉంటాయని గాలి మద్దిలేటిరెడ్డి దంపతులు అన్నారు. ఇందులో భాగంగానే స్వయంగా గాలి మద్దిలేటిరెడ్డి దంపతులు శివస్వాములకు భిక్ష వడ్డించారు. ఈ కార్యక్రమంలో శివదీక్ష మాలాధారులు వెంకటప్ప, సుభాష్‌రెడ్డి, శివకృష్ణయాదవ్, లక్ష్మయ్య, సుబ్బయ్య, కడ్డీ శివ, బాలాజీ, బాలచంద్రుడు, యల్ల కృష్ణ, మహేష్, లావు నరసింహుడు, సింహ కాశి, మల్లికార్జున, తాతయ్యస్వామి, నిఖిలేశ్వరరెడ్డి, యల్లారెడ్డి పాల్గొన్నారు.

## పెళ్లికానుకలు అందజేసిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన తమ్మత్యల భాస్కర్ కుమార్తె మరియు బనగానపల్లె మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన చల్లా మద్దిలేటి కుమార్తెల వివాహాలను పురస్కరించుకుని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ఆదివారం ఇరువురు పెళ్లి కుమార్తెలకు పెళ్లి కానుకలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ మా తల్లిదండ్రులైన బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మల జ్ఞాపకార్థం తన సొంత నిధులతో పెళ్లికుమార్తెలకు మాత్రమే వివాహ కానుకలను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పెళ్లికానుకలు అవసరమైన పెళ్లికుమార్తెలు వారి వివాహ ఆహ్వానపత్రికతో సంప్రదించాలని బీసీ రాజారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం తదితరులు పాల్గొన్నారు.

## 'ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండి'

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొలిమిగుండ్లతో పాటు మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో నేడు సోమవారం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పర్యటించనున్నారని, ఎమ్మెల్యే పర్యటనను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి ఆదివారం తెలిపారు. ఉదయం స్థానిక సాయిబాబా ఆడిటోరియంలో గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో ప్రత్యేక సమావేశం వుంటుందని అన్నారు. అయా గ్రామాలకు చెందిన గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు తప్పక హాజరు కావాలని అంబటి గుర్విరెడ్డి కోరారు. అనంతరం మధ్యాహ్నం 2గంటల నుండి మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత ్వం కార్యక్రమంలో బాగాంగా ఎమ్మెల్యే పర్యటిస్తారని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సచివాలయ ఉద్యోగులు, ఆగ్రామ వాలంటీర్లు, అయా శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మద్దమ్మ జాతరకు ముస్తాబు

**మద్దికెర, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** మద్దికెర గ్రామంలో నేడు, రేపు జరుగు శ్రీ మద్దమ్మవ్వ జాతర సందర్బంగా భక్తులకు, ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు దేవాలయాన్ని ముస్తాబు చేస్తున్నట్లు జడ్పిటిసి మురళీధర్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు నీలకంఠ రాయుడు, ఎంపిటిసి గద్దల ఆంజనేయులు తెలిపారు. ఆదివారం పనులను పరిశీలించి మాట్లాడారు. మద్దికెర గ్రామ పంచాయతీ తీర్మాణం మరియు సర్పంచ్ బండారు సుహాసిని ఆదేశాల మేరకు రథోత్సవం జరుగు తేరుబజారు వీధిలో రస్తాను చదును చేసి గ్రావెలింగ్ చేయించినట్లు తెలిపారు. అదేవిధంగా మద్ద మ్మకుంట కట్ట మీద ల్యాండ్ లెవలింగ్ చేసి గ్రావెలింగ్ చేయిచడం జరిగిందన్నారు. అంతేకాక మద్దమ్మ కుంట చుట్టూ ఉన్న ముళ్లకంపలను ఆక్రమణలను తొలగించి కట్టను కట్టదిగువ భాగమును సర్వాంగ సుందరంగా తయారు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాసయాదవ్, పంచాయతీ సలహాదారుడు బండారు ఆంజనేయులు, వార్డు సభ్యులు జంబునాథరాయుడు, కవిరెడ్డి, కృష్ణ, వైసిపి నాయకులు ముజ్జుర్ రామాంజనేయులు తదితరులున్నారు.

## రాక్షసపాలనను తరిమికొట్టండి

**– కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి**

**హొళగుంద, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** రాక్షసపాలనను తరిమికొట్టాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన హొళగుందలో స్థానిక కార్యాలయంలో ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డిఎస్ భాషా ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మస్తాన్‌వలి మాట్లాడుతూ రాహుల్‌గాంధీ జోడోయాత్ర స్పూర్తితో హాత్ సే హాత్ జోడో అభియాన్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖజానాను లూటీ చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా అమలు చేస్తామని వంటగ్యాస్ సిలిండర్‌ను రూ.500లకు పంపిణీ చేస్తామని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తామని యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రత్యేక చర్యలు చేపడతా మన్నారు. కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకీ తీసుకురావాలని రాహుల్ గాంధీని ప్రధానిని చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు ఇప్పటినుండే నడుంబిగించి కష్టపడి పనిచేయాలన్నారు. అలాగే బిజెపి అవినీతిని ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రధాని మోడీ కనుసన్నల్లో కేంద్రంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో అనేక కుంభకోణాలు జరుగుతున్నా ప్రశ్నించేవారు లేరన్నారు. రక్షణకు సంబంధించిన ఆయుధాలు కొనుగోలులో అవకతవకలు చోటు చేసుకున్నాయన్నారు. రాఫెల్ జెట్ ఒప్పందంలో 36జెట్ విమానాలు అధిక ధరలకు కొనుగోలు చేసి బిజెపి అవినీతికి పాల్పడిందని మండిపడ్డారు. అవినీతిపై బిజెపి రెండు నాలుకలతో ద్వంద ప్రమాణాలతో మాట్లాడుతుందనే చారిత్రక సత్యమన్నారు. బిజెపి ముఖ్యమంత్రులపై ఎన్నో ఆరోపణలు వచ్చినా వారిపై చర్యలు చేపట్టడానికి కేంద్రం నిరాకరిస్తుందన్నారు. బిజెపియేతర రాష్ట్రాల్లో కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ దాడులు చేస్తూ కొంతమంది నాయకులను తమ దారిలోకి తెచ్చుకోవడం పరిపాటిగా మారిందన్నారు. అదే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్ర పునర్వ్యవస్థీ ్ధరణ చట్టం 2014 అమలు చేస్తామన్నారు. అలాగే ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీం, రూ.3లక్షల వరకు రుణమాఫీ, యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, మహిళలకు సాధికారిత, అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు చేస్తామన్నారు. అంతకుముందు కాంగ్రెస్ నాయకులు బస్టాండ్ నుండి మేళతాళాలతో పార్టీ జెండా లతో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీరాములు, మైనార్టీ చైర్మన్ ఖాజాహుసేన్, ఎస్‌సి చైర్మన్ బజారన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్త, డిసిసి చైర్మన్ సుధాకర్‌బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బతుకన్న, హొళగుంద నాయకులు మంగయ్య, డిఎస్ నూర్, పీరా, పుల్లయ్య, ఎక్బాల్, వెంకటేష్, డిఎస్ హేసార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమికి ప్రత్యేక పూజలు

**మద్దికెర, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెర గ్రామంలో వెలసిన కోరిన కోరికలు తీర్చే దేవుడు ఆరోగ్య ప్రధాత కొలిచేవారికి కొంగుబంగారంగా వెలుగొందుతున్న శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి దేవాలయం నందు పౌర్ణమి సందర్బంగా స్వామి వారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు, నిజరూప దర్శనం, అన్నదాన కార్యక్రమం జరుపబడింది. ఈ పూజల్లో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అలాగే కసాపురం నందు వెలసిన శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయం నందు తలారి పరుశురాం, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భారీఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

## బంటనహాల్ రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని శవం

**చిప్పగిరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బంటనహాల్ గ్రామ రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని పురుషుడి శవం కనుగొన్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు మృతుడి వయసు దాదాపు 35నుండి 40సం॥లు ఉంటుందని రైల్వేస్టేషన్ దగ్గరలో కి.మీ నంబర్ 247/2వద్ద పడి ఉన్నాడని చూడడానికి ట్రైన్ పైకి ఎక్కడం వలన కరెంటు షాక్ తలకు తగిలి చాతికి, చేతులకు, కాలికి గాయాలు కావడంతో చనిపోయి ఉంటాడని ఊహిస్తున్నామన్నారు. గుర్తుపడితే ఎవరైనా 9866144616, 9000324227లకు తెలియజేయాలని రైల్వే ఎస్ఐ మహేంద్ర తెలిపారు.

## సీజ్ చేయబడిన బియ్యం వేలం పాటలు

**నంద్యాల, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పట్టుబడిన రేషన్ బియ్యాన్ని సీజ్ చేసిన విషయం తెలిసిందే జిల్లాలో 287.567 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని జిల్లా జాయింట్ కలెక్టరు టి నిశాంతి అధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. వేలం పాటలను పారదర్శకంగా నిర ్వహించామని తెలిపారు. వేలం పాటల్లో అధికసంఖ్యలో పాల్గొన్నారు. వేలం పాటల్లో ఒక కేజి బియ్యాన్ని అత్యధిక ధర అయిన రూ.51లు లభించింది. దీంతో ప్రభుత్వానికి లక్షలాది రూపాయలు ఆదాయం చేకూరింది. వేలం పాటల్లో ఎలాంటి అవకతవకలకు అస్కారం లేకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య పారదర్శకంగా నిర్వహించారు. రేషన్ బియ్యాన్నిఅక్రమంగా రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేర నివారణే లక్ష్యం..!

**తరువాయి...** కార్యకలపాలను అడ్డుకట్టవేసేందుకు చర్యలు చేపట్టారు. జిల్లాలోని రద్దీ ప్రధానమైన ముఖ్యమైన సమస్యాత్మకమైన ప్రాంతాలలో పోలీసు అధికారులు నేర నివారణే లక్ష్యంగా సిసి కెమెరాలు ఏర్పాటు ఏర్పాటు చేసి గట్టి నిఘా ను ఏర్పాటు చేస్తున్నారు. కర్నూలు పట్టణంలోనే 721(157 బృహస్పతి సిసి కెమెరాలు 564 మ్యాట్రిక్స్ సిసి కెమెరాలతో)సిసి కెమెరాలతో నిఘా ను పటిష్టం ఉంచామన్నారు. కర్నూలు పట్టణంలో ఏక్కడైనా సమస్యలుంటే కర్నూలు పోలీసు వెబ్‌సైట్ లింకుని క్లిక్ చేసి రాత్రి పోలీసు పెట్రోలింగ్ కోసం హెచ్‌టిటిపి://కర్నూలుపోలీస్.ఇన్/సేఫ్‌సిటీ లింక్ ను క్లిక్ చేయాలన్నారు. 2023లో కర్నూలు నగరాన్ని పూర్తిల సేఫ్ సిటిగా మార్చేందుకు గట్టి చర్యలు చేపట్టామన్నారు. ప్రజల్లో భద్రత భావాన్ని పెంపోందిస్తామన్నారు. అసాంఘిక కార్యకలపాల అడ్డుకట్ట పై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. కర్నూలు నగరాన్ని సేఫ్ సిటిగా మార్చేందుకు రాత్రి గస్తీకి 22 వాహనాలను ఏర్పాటు చేశామన్నారు. కర్నూలు పట్టణంలో రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేకంగా పోలీసు బృందాలను పోలీసు వాహానాలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు 96 మంది హెచ్‌టిటిపి://కర్నూలుపోలీస్.ఇన్/సేఫ్‌సిటీ లింక్ ను క్లిక్ చేసి ఫిర్యాదులు నమోదు చేసి కర్నూలు పోలీసులు వెబ్ సైట్ ద్వారా లబ్ధి పొందారని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తెలిపారు.

## ఇది అంతం కాదు.. ఆరంభం..!

**తరువాయి...** జీవితాలతో అట్లాడుకుంటూ అవాస్తవాలు మాట్లాడితే ఊరుకునేది లేదంటూ హెచ్చరించారు. కర్నూలు, హైదరాబాద్ అనంతపురంలలో ఎంత మంది దగ్గర భూమి కబ్జాచేశారో బాధితులందరితో ఒక సమావేశం ఏర్పాటు చేస్తానని ఆరోజు వారికి సమాధానం చెప్పడానికి సిద్దంగా ఉండు అంటు పేరొ ్కన్నారు. ఇంక్కొసారి మాట్లాడితే నీ రెండవ స్టోరీ మొదలు పెడతానని ఇది ఇంతటితో అగదని ఇది అంతం కాదు ఆరంభమంటూ పేర్కొన్నారు. వీటన్నింటికి సమాధానం చెప్పా లంటూ పేర్కొన్నారు. రాష్ట్రటిడిపి ప్రధానకార్యదర్శి ఎవిఆర్ ప్రసాద్‌తోపాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంలో భారీగా చేరిక

**ఆత్మకూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** పట్టణంలోని కొత్తపేట కాలనివాసులు, మరియు మధుబాయ్ కుటుంబానికి చెందిన వారు దాదాపు 500 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో వారు చేరారు. దీంతో ఆయనప వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు రాష్ట్రంలో చంద్రబాబు వలనే అభివద్ధి జరుగుతుందని 2024లో పార్టీ గెలుపు కృషిచేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అర్థికసాయం అందజేసిన ఎమ్మెల్యే శిల్పా

**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కుమ్మరి కుంట వీధిలో నరసప్ప కుమారుడు ఎం అంజనేయులు ఇల్లు గత రెండు రోజుల క్రితం విద్యుత్ షాట్ సరూ ్యటితో ఇంట్లో ఫర్నిచర్ పూర్తిగ దగ్ధం అయిన విషయాన్ని మాజీ ఎంపిపి దేసు వెంకటరామిరెడ్డి విషయాన్ని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి తెలపగా బాధితున్ని పిలిపించుకొని రూ.10 వేలు అర్థి ్ధకసాయం అందజేసి బాధితునికి మనోధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపిపి దేసు వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు అందరిని ఉత్తీర్ణులుగా చేయాలి

**– సబ్జెక్టు టీచర్లకు వెనకబడిన విద్యార్థులకు ప్రతే ్యక శిక్షణ ఇవ్వాలి : డిఇఓ అనురాధ**

**నంద్యాల విద్య, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షలు ఏప్రిల్ 3వ తేది నుంచి నిర్వహించేందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిందని జిల్లాలోని 10వ తరగతి చదివే విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యేందుకు అయా సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు వెనకబడిన విద్యార్థుల పట్ల దత్తత తీసుకొని అందరు పాస్ అయ్యేవిధంగాచూడాల్సిన బాధ్యత సబ్జెక్టు టీచర్లదే అంటూ జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ పేర్కొన్నారు. సబ్జెక్టు టీచర్ల ఒరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో నంద్యాల జిల్లా పదవ తరగతి పరీక్షల్లో అందరు పాసయ్యేవిధంగా కష్టపడి చదివించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఆమె పేర్కొన్నారు. ప్రతిపాఠశాల యందు నూరుశాతం విద్యార్థులు పాస్ అయ్యేవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలనా ్నరు. ఓరియేంటేషన్ శిక్షణలో కోర్సు డైరెక్టరు గంగుల శ్రీనివాసరెడ్డి అధ్వర్యంలో సెయింట్ జోసెఫ్ పాఠశాలలో లెక్కలు, ఫిజికల్ సైన్స్, న్యాచురల్ సైన్స్ సబ్జెక్టులకు నిర ్వహకులుగా లెక్కలకు సుబ్బయ్య, జగన్‌మోహన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు, సైన్స్‌కు సుబ్బారెడ్డి, మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి ్డలు, ఫిజికల్ సైన్స్‌కు బషీర్, సుందర్‌లు శిక్షణ ఇచ్చారు. ఇందులో డిఇఓ మాట్లాడుతూ ప్రతిపాఠశాల యందు 50 రోజులకు ఓ ప్రణాళికను రుపొందించుకోవాలని ప్రభుత్వం చేసే పర్యవేక్షణలో ఉపాధ్యాయులు తప్పులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెనకబడిన విద్యార్థుల కోసం ప్రణాళికల ద్వారా వారిని చదివించాలన్న నాలుగు రివిజన్ టెస్టులతో పాటు సమీక్ష సమావేశం ఒక ప్రిఫైనల్ టెస్టు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు వివరించాలని ప్రతివిద్యార్థి పదవతరగతిలో ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతిఒక్క సబ్జెక్ట్ ఉపాధ్యాయులు తీవ్రంగా కృషిచేయాలని ఆమె కోరారు. కార్య క్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు సుమారుగా 400 మంది పాల్గొన్నారు.

## ప్రజల్లో అవగాహన పెంచండి

**బేతంచెర్ల, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:** చిన్న చిన్న విషయాలకు ఘర్షణలు తలెత్తి మనస్పర్ధలతో కేసులు నమోదు చేయించుకున్న ఇరువర్గాలకు రాజీయే రాజమార్గమన్న విషయం పై అవగాహన కల్పించి ఈనెల 11వ తేది జరిగే జాతీయ లోక్‌అదాలత్‌లో అత్యధిక కేసులు రాజీ అయ్యేలా చూడాలని స్టేషన్ సిబ్బందికి, గ్రామీణ మహిళ పోలీసులకు సీఐ ప్రీతమ్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ నందు లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారం చేసుకునేందుకు కేసుల్లోని ఇరువర్గాలకు ఎలా అవగాహన కల్పించాలి అన్న అంశం పై స్టేషన్ సిబ్బంది, గ్రామీణ మహిళ పోలీసులకు సీఐ ప్రీతమ్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సీఐ మాట్లాడుతూ చిన్న చిన్న ఘర్షణలు గ్రామాల్లో శాంతి విఘాతానికి కారణం కాకుండా ఉండాలంటే కేసుల వల్ల జరిగే నష్టాలను వివరించాలన్నారు. రాజీ కావడం వల్ల ఇరువర్గాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని గ్రామాల్లో శాంతిభద్రతలు నెలకొంటాయన్న విషయం పై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. గ్రామాల వారిగా కేసుల వివరాలను వెల్లడిస్తూ లోక్‌అదాలత్ పరిధిలోని కేసులన్నింటిని పరిష్కరించుకునేలా ఇరువర్గాలకు అవగాహన కల్పించే బాధ్యత స్టేషన్ సిబ్బంది, మహిళ పోలీసులదేనని ఆయన అన్నారు. ఏమైనా మీ స్థాయికి మించిన విషయాలు ఉంటే మా దృష్టికి తీసుకురండి అని ఆయన సూచించారు. ఏది ఏమైనా లోక్‌అదాలత్‌లో అత్యధిక కేసులు రాజీ అయ్యేలా పనిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, స్టేషన్ సిబ్బంది, మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన సిఐ

**తుంగభద్ర(మంత్రాలయం), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుంగభద్ర గ్రామంలో ఉన్న రైల్వే స్టేషన్‌ను సిఐ శ్రీనివాసులు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. రైల్వే ఎస్ఐతో వివరాలు సేకరించారు. ప్రయాణికులకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రయాణికులకు అవసరకమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. అంతకుముందు మాధవరం చెక్‌పోస్ట్‌లో వాహనాల తనిఖీ నిర్వహించారు. నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానాలు విధించారు.

## ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**పత్తికొండ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బురుజులు నరసన్న డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో 8వారాలుగా పనిచేస్తున్న కూలీలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించలేదని వాపోయారు. 200రోజుల పనిదినాలు కల్పించాలని రూ.600లు కూలీ, పనిముట్లు ఇవ్వాలన్నారు. పనిచేసిన 15రోజుల్లోపు కూలీలకు చెల్లించాలని మేటీలకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వాలని వలసలు వెళ్తున్న కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇలాగే కొనసాగితే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. వ్యకాస నాయకులు చికామణి, ఈరన్న, లక్ష్మన్న, తిరుపాల్, రంగస్వామి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన వెళ్లే శివభక్తులకు అన్నప్రసాద వితరణ

**గడివేముల, ఫిబ్రవరి05, ప్రభాతవార్త ;** మండలంలోని తిరుపాడు గ్రామం మీదుగా కాలినడకన శ్రీశైలం వెళ్లే శివస్వాములకు, భక్తులకు ఈనెల 8వ తేదీ నుంచి 16వ తేదీ వరకు తిరుపాడు గ్రామంలో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తిరుపాడు గ్రామప్రజలు, నిర్వాహకులు యుగంధర్, వడ్డే బి.వి.రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు సహకరించి భాగస్వాములు కావాలన్నారు. అన్నప్రసాద వితరణకు ఎవరైనా భక్తులు ధన, వస్తు రూపంలో కానుకలు ఇవ్వదలిస్తే 9490000526, 9024232148 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## అయ్యా...ముఖ్యమంత్రి గారు 6వ తేది వచ్చినా జీతాలు లేవు

**నంద్యాల, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:** ప్రభుత్వంలో ఓ భాగమైన ఉద్యోగులమైన ఉపాధ్యాయులమైన మాకు న్యాయం చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పైనే ఉందని జనవరి నెల దాటిపోయి వారం రోజులు గడిచినా నేటికి ఉపాధ్యాయులకు, ఉదో ్యగులకు, పెన్షనర్లకు జీతాలు పడక అవస్థలు పడుతున్నారని ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడం దారుణమని ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మౌలాలి, అజాంబేగ్‌లు రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గోపాల కృష్ణలు పేర్కొన్నారు. ఆదివారం ఎస్టీయుభవన్‌లో ఉపాధ్యాయులతో ప్రతే ్యక సమావేశాన్ని నిర్వహించారు. సకాలంలో వేతనాలు, జీతాలు పడకపోవడంతో బ్యాంకుల్లో తీసుకున్న ఇంటి రుణాలకు, విద్యారుణాలకు, పర్సనల్ రుణాలకు ఈఎంఐలు చెల్లించలేక పోతున్నామని బ్యాంకు అధికారులు మా ఖాతాలను నిలుపుదల చేస్తున్నారని పేర్కొన్నారు. జీతాలు లేక అప్పులు దొరక్క ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 1వ తేదిన జీతాలు వేసి ఆదుకోవాలని వారు కోరారు. ఉపాధ్యాయులకు రావాల్సి న ప్రావిడెంట్ ఫండ్, జీవితభీమా తుది చెల్లింపులు రెండు సంవత ్సరాలు దాటినా ఇప్పటివరకు చెల్లించలేకపోవడం శోచనీయమన్నారు. మా కోట్లాది రూపాయల సొమ్మునుమాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిఎ బకాయిలు, పిఆర్సీ బకాయిలు చెల్లించరు, సమయానికి జీతాలు ఇవ్వరు, మేమేలా బ్రతకాలి అంటూ ఉద్యోగులు కూడ ప్రజల్లో ఒకభాగమే అని వారి సంక్షేమం కూడ ప్రభుత్వ బాధ్యతకాదా అంటూ ప్రశి ్నంచారు. వెంటనే జీతాలు, పిఆర్సీ బకాయిలు, డిఎ బకాయిలు, పిఎఫ్, భీమా బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సుంకన్న, దేవేందర్‌రెడ్డి, నాగేశ్వర్‌నాయక్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్రకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**– ఆలూరు మాజీ తెదేపా ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్**

**ఆలూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్రకు అడుగడుగునా ప్రజలు పూలతో బ్రహ్మరథం ఆలూరు మాజీ తెదేపా ఇంచార్జ్ వైకుంఠం శివప్రసాద్ అన్నారు. చిత్తూరు జిల్లా కాణిపాకం సమీపంలో నారా లోకేష్ చేపడుతున్న పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఆలూరు నియోజకవర్గ ప్రధాన సమస్యలను ఆయనకు వివరించారు. మూడున్నరేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వం చేపట్టిన వైఫల్యాలను ఎండగడుతూ పాదయాత్ర సాగుతుందని ప్రజలు కూడా బ్రహ్మరథం పడుతున్నారన్నారు.

## అంగన్‌వాడి సెంటర్లు తనిఖీ

**రచ్చుమర్రి(మంత్రాలయం), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఉన్న అంగన్‌వాడి సెంటర్లను ఆదివారం ఏసిడిపిఓ మద్దమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో ఉన్న 2,3,4,5 సెంటర్‌లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సెంటర్‌లలో ఉన్న చిన్న పిల్లలను, బాలింతలను పౌష్టికాహారం సక్రమంగా అందిస్తున్నారా లేదా అంటూ అడిగి తెలుసుకున్నారు. తప్పకుండా బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. పూర్వవిద్య, పౌష్టికాహారం స్టాకు వివరాలను తెలుసుకున్నారు. అంగన్‌వాడి సెంటర్‌లలో రికార్డు లను ఎప్పటికప్పుడు సక్రమంగా మెయింటేన్ చేయాలని సూచించారు. వీరివెంట అంగన్‌వాడి టీచర్లు మీనాక్షి, భారతి, లావణ్యాదేవి, అమల తదితరులు ఉన్నారు.

## సర్కారిసేవగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి05, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్స వాన్ని నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్స వం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్స వమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు నిర్వహించారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూడలేకే అసత్య ఆరోపణలు

**–వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి**

**మంత్రాలయం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూడలేకే ప్రతిపక్ష పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో నవరత్నాలు–పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా కటికె నసీమ, రాజాసాబ్ దంపతులు నూతన గృహాన్ని నిర్మించుకున్నారు. ఈ గృహాన్ని ప్రదీప్‌రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం జగనన్న కాలనీలో వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న గృహ నిర్మాణాలను పరిశీలించారు. గృహాల నిర్మాణాలను వేగవవతం చేయాలని ఆదేశించారు. వీరివెంట నాయకులు లక్ష్మినారాయణరెడ్డి, మద్దిలేటి, వైసిపి పట్టణ కార్యదర్శి అశోక్‌రెడ్డి, సర్పంచ్ భీమయ్య, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున తదితరులు ఉన్నారు.

## బిసిలను ఎస్‌టి జాబితాలో చేర్చాలి

**– తెలుగు రాష్ట్రాల బిసి, వాల్మీకి సంఘం నాయకులు, న్యాయవాది వీరన్ననాయుడు**

**ఆదోని, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** బిసిలను ఎస్‌టి జాబితాలో చేర్చాలని తెలుగు రాష్ట్రాల బిసి, వాల్మీకి సంఘం నాయకులు, సీనియర్ న్యాయవాది వీరన్ననాయుడు అన్నారు. అనంతపురం జిల్లా పామిడి, కల్లూరు, సత్యసాయి జిల్లాలో కదిరి, ధర్మవరంలో పర్యటించి వివాహ వేడుకలకు హాజరై వాల్మీకి సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. ఆదివారం సాయిభారతి పాఠశాలలో వాల్మీకుల అఖిలపక్ష సమావేశం నిర్వహించి ఎస్‌టి హోదా కొరకు పోరాట పిలుపును ఇవ్వడం జరిగింది. ఈ వాల్మీకుల అఖిలపక్ష సమావేశానికి బిజెపి జాతీయ నాయకులు డాక్టర్ పార్థసారథి, బిసి ఫెడరేషన్ ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు, కాంగ్రెస్ నాయకులు నీలకంఠప్ప, కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్‌పి చైర్మన్ తిక్కన్న, కల్లుబావి రాజు, అరేకల్ రామకృష్ణ, అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశానికి హాజరైన ప్రతిఒక్కరు ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నుండి వాల్మీకుల తరుపున ఎమ్మెల్యే టికెట్టును కోరుతున్న వీరన్ననాయుడుకు వారు సంపూర్ణ మద్దతు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు ఆలూరు నియోజకవర్గమే కాకుండ రాష్ట్రంలో వాల్మీకులకు జనాభా నిష్పత్తి ప్రకారం 18ఎమ్మెల్యే సీట్లు, 4ఎంపి సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా వీరన్ననాయుడు మాట్లాడుతూ వాల్మీకుల ఎస్‌టి సాధన కొరకు పోరాటం ఉదృతం చేయాలన్నారు. వాల్మీకులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. వాల్మీకులు తమ పిల్లలను బాగా చదివించి మంచి విద్యాబుద్దులు నేర్పించాలని కోరారు. అలాగే ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నుంచి వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన తనకు ఎమ్మెల్యే టికెట్ కేటాయిస్తే ఆలూరు నియోజకవర్గ అభివృద్ది చేసి చూపుతానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## క్రీడాపోటీల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

**– సిఐ ఈశ్వరయ్య**

**ఆలూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** క్రీడాపోటీల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని ఆలూరు సిఐ ఈశ్వరయ్య అన్నారు. ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సీనియర్ జర్నలిస్టు రాజేష్ అధ్యక్షతన పోలీస్, జర్నలిస్టుల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. సిఐ ఈశ్వరయ్య టాస్ ఎగురవేసి మొదట బ్యాటింగ్ చేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. కెప్టెన్‌లుగా ఎస్ఐ విజయకుమార్, జర్నలిస్టు షార్జాన్‌లు వ్యవహరించారు. పోలీసుల జట్టు విన్నర్స్‌గా నిలిచారు. విన్నర్స్‌గా నిలిచిన పోలీస్ జట్టుకు, రన్నర్స్ జర్నలిస్టు జట్లకు ఏపియుడబ్ల్యుజె జిల్లా నాయకులు సుంకన్న, స్వరూప్‌కుమార్‌లు షీల్డ్‌లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు డాక్టర్ నాయక్, రామానుజులు, మల్లికార్జున, విజయ్, మల్లికార్జున, జర్నలిస్టులు కోటి, యశ్వంత్‌కుమార్, రాజు, గోపాల్, సూరి, అంజి, సోము, నాగరాజుగౌడ్, యూసుఫ్, నాగరాజు, డానియేల్, వీరేష్, రాజేష్, కర్ణ, గోవిందురాజులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా హెల్ప్‌డెస్క్‌లో పనితీరు బాగుండాలి

**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 05, ప్రభాతవార్త:** ఉమెన్ హెల్ప్‌డెస్క్‌లో పనితీరు బాగుండాలని నంద్యాల అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆర్ రమణ అదేశించారు. ఆదివారం హెల్ప్‌డెస్క్‌ను అకస్మికంగా తనిఖీచేసి పరిశీలించారు. ఈసందర బ్ంగా ఆయన మాట్లాడుతూ అపదలో వున్న మహిళలకు ఉమెన్ హెల్ప్‌డెస్క్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. చట్టపరిధిలోని మహిళలకు సహయ సహకారాలు అందించాలని సమస్యల పరిష్కారం మార్గాలను చూపాలన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్ నందు ఉమెన్ హెల్ప్‌డెస్క్ సక్రమంగా పనిచేసేవిధంగా ఆ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు ఇచ్చే ఫిర్యాదులకు ప్రతే ్యక రిజిస్టర్‌ను ఉపయోగించాలన్నారు. మహిళలకు భద్రతభావం కల్పించేలా చూడాలని తెలిపారు. దిశయాప్ పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. ఆయనతో పాటు సిఐ నరసింహులు, రవీంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## కమనీయం..రమణీయం.. కౌలుట్ల చెన్నకేశవ స్వామి రథోత్సవం..!

**దేవనకొండ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : మండల** పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో వెలసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవస్వామి రథోత్సవం ఆదివారం అశేష జనసంద్రోహం మధ్య రథోత్స వం కమనీయం..రమణీయంగా సాగింది. ఈ రథోత్స వానికి ముఖ్యఅతిథులుగా హాజరైన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, శ్రీనివాసులుకు ఆలయ కమిటీ చైర్మన్ హనుమంతరెడ్డి, దేవాదాయ శాఖ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డిలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అశేష భక్తజనం మధ్య మంత్రి జయరాం సోదరులు రథోత్స వాన్ని ముందుకు లాగారు. స్వామి వారి రథోత్స వం తిలకించడానికి వివిధ ప్రాంతాల నుండి వేలాది సంఖ్యలో భక్తాదులు హాజరై పూజలు నిర్వహించి తమ ముడుపులను చెల్లించుకున్నారు. పత్తికొండ సిఐ రామకృష్ణారెడ్డి స్థానిక ఎస్ఐ భూపాలుడు ఆద్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. రథోత్స వానికి వచ్చిన భక్తాదులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ ఎండోమెంట్ ఆద్వర్యంలో అన్ని వసతులు కల్పించారు. మండల జడ్‌పిటిసి కిట్టు, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుముంబా, నాయకులు మద్దిలేటి నాయుడు, ప్రేమనాథ్‌రెడ్డి, దివాకర్ నాయుడు, నారాయణరెడ్డి, మదన్‌మోహన్ రెడ్డి, చిన్నయ్యశెట్టి, కరివేముల వీరేష్, ఎల్‌కె శ్రీనివాసులు, రాజన్న, తిరుమలేష్ నాయుడు, నారాయణ, రాజు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కాశీవిశ్వేశ్వర స్వామి కల్యాణమహోత్సవం

**బేతంచెర్ల, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రహిమాన్‌పురం గ్రామంలో కొలువైన శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి కల్యాణ మహోత్స వం ఆదివారం వైభవంగా జరిగింది. ప్రతి ఏడాది మాఘమాస పౌర్ణమి రోజు జరిగే స్వామివారి కల్యాణానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడం జరుగుతుంది. స్వామివారి కల్యాణోత్స వంలో భాగంగా అర్చకులు స్వామిఅమ్మవార్లకు తెల్లవారుజాము నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. సాయంకాలం స్వామిఅమ్మవార్లకు నందికోల సేవ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్, గ్రామస్తులు శ్రీనాథరెడ్డి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

**బండలాగుడు పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం :** కాశీవిశ్వేశ్వరస్వామి కల్యాణోత్స వం సందర్భంగా నాలుగు పండ్ల వృషభరాజములకు నిర్వహించిన బండలాగుడు పోటీల్లో పి.రుద్రవరానికి చెందిన రాముడు వృషభరాజములు మొదటి బహుమతి గెలుచుకున్నాయి. గద్వాలా జిల్లా ఐజకు చెందిన హార్మన్ పెద్దయ్య వృషభరాజములు రెండవ బహుమతిని గెలుచుకున్నాయి. కర్నూలుకు చెందిన బందెల గురుచరణ్‌కు వృషభరాజములు మూడవ బహుమతిని, వెంగలంపల్లెకు చెందిన దర్శినిత్ వృషభజరాములకు నాలుగవ బహుమతిని, మైలవరానికి చెందిన నాగుల అంకన్న వృషభజరాములు ఐదవ బహుమతిని, బేతంచెర్లకు చెందిన హేమనాథ్‌రెడ్డికి చెందిన వృషభరాజములు ఆరోవ బహుమతిని గెలుపొందాయి. వీటికి దాతలు బహుమతుల ప్రదానం చేశారు.

# గృహసారథులు అంకిత బావముతో పని చేయాలి-కాటసాని




**కోవెలకుంట్ల, పిబ్రవరి 5, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి ఎంతో నమ్మకముతో నియమిస్తున్న గృహసారథులు అంకిత బావముతో పని చేసి మళ్లి మన ప్రభుత్వం వచ్చే విదముగా చూడాలని కోరారు. అదివారము కోవెలకుంట్ల పట్టణంలోని వీరభద్ర ఫంక్షన్‌హాలు నందు గృహసారథుల శిక్షణ కార్యక్రమముల పార్టి మండల అద్యక్షులు భీమిరెడ్డి ప్రతాపరెడ్డి అద్యక్షన నిర్వహించారు. ఇందులో రాష్ట్ర పరిశీలకుడు మాజీ మంత్రి రామసుబ్బారెడ్డితో యంయల్‌ఎసి అభ్యర్థి రవీంద్రారెడ్డితో కలిసి కాటసాని పాల్గొన్నారు. ఈ సందర్బముగా యంయల్‌ఎ మాట్లాడుతూ మన ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న సంక్షేమ పలాలను సారథులు జనాల్లోకి తీసుకుని వెల్లాని కోరారు. 175 వైనాట్ స్థానాలు నే నినాదములో ముందుకు సాగాలని చెప్పారు. గత ఎన్నికల్లో చంద్రబాబు 2014లో 600హామీలు ఇచ్చాడు ఒక్కటి కూడా నేరవేర్చలేదన్నారు. ఇక్కడున్న బిసి జనార్ధనరెడ్డి అసూయ, ఈర్వషతో అల్లాడుతు న్నాడని నాటి జన్మభూమి కమిటిలు ద్వార తెలుగు దేశం నాయకులు జేబులు నింపుకున్నారని ఆరోపించారు. గృహసార్థులు ప్రతి ఇంటికి తిరిగి జగనన్న సంక్షేమ పలాలువివరిసు ్తండాలని కోరారు. మన పథకాలు జనాల్లోకి తీసుకుని వెల్లిమీ పనితీరు మెరుగు పరుచుకోవాలని చెప్పారు. మన అందిస్తున్న ఇంటి వద్దనే పింఛపే పంపిణీని వివరించాలని చెప్పారు. ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు కుమారుడు చేస్తున్న పాదయత్రలో పట్టుమని పది మంది కూడా ఉండటము లేదన్నారు. వార్డు మెంబరు, గాని సర్పంచుగాని పాదయాత్ర చేస్తు కనీసము 100మంది ఉంటారని చెప్పారు. గత తెలుగు దేశం హయాములో పథకాలు కర్యాకర్తలకే కొన్ని పథకాలను అందలేదన్నారు. అదే మన ప్రభుత్వం పార్టిలకుఅతీతంగా అందరికి అందిస్తు న్నామని చెప్పారు. కోవెలకుంట్ల పట్టణంలో 740మందికి ఇంటి పట్టాలు ఇచ్చన ఘనత మాదే అన్నారు. అదే తెలుగు దేశం హయాములో ఎంతో మందికి ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. మా నమ్మకు నీవ్వే జగన్న అనే నినాదములో వైయస్‌అర్ గృహసారథులను ఇంటింటికి పంపించడము జరుగుతుందని చెప్పారు. 2024లో బనగానపల్లె నియోజక వర్గ బారీ మెజార్టీతో తిరిగి వైయస్‌అర్ పార్టి జెండా ఎగుం ేవేస్తుందని చెప్పారు. ఈ రోజుకు మీకు సంక్షేమ పలాలు అందించాము మాకు ఓటు వేయాలని అడిగే దమ్ము దౌర్యముతో ప్రజల వద్దకు వెల్లుతున్నామని చెప్పారు. మరి తెలుగు దేశం పార్టి నాయకులు ఏ దమ్ము దౌర్యముతో ప్రజల వద్దకు వెల్లారో వారే సమాదానము చెప్పుకోవాలన్నావరు. మేము ఈనాడు అందిస్తున్నసంక్షేమ పథకాలు మరి ఏనాడు బిసి గాని తెలుగు దేశంపార్టి చంద్ర బాబునాయుడు ఎందుకు అందించలేదని కాటసాని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టరు రామిరెడ్డి, డాక్టరు శ్రీదరరెడ్డి, కర్రహర్షవర్ధనరెడ్డి కర్రగిరిజ, సర్పంచు మెట్ల సరళ, ఉపసర్పంచు సూర్యనారాయణ రెడ్డి చిక్కెపల్లె ప్రసాదరెడ్డి, ,నాగార్జునరెడ్డి ్జవెలగటూరు సర్పంచు యల్‌విసుదాకరరెడ్డి చిక్కెపల్లె రామకృష్ణారెడ్డి, అమడాల సర్పంచు బాలమద్దిలేటి, గుంజలపాడు రామసుబ్బారెడ్డి వందలాది మంది కార్యకర్తలుఎపాల్గొనా ్నరు,.

# చౌడమ్మ సన్నిధిలో కోట్ల పూజలు..!

**- చీర సారా సమర్పించిన కోడుమూరు పాలక వర్గం**

**కోడుమూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ః** పట్టణంలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి ఆలయంలో ఆదివారం తెలుగు దేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, తనయుడు కోట్ల రాఘవేంద్రారెడ్డిలు సర్పంచు భాగ్యరత్నలు సంప్రదాయ పద్దతిలో ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ కమిటి నిర్వాహకులు ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరీదేవి జాతర ఉత్సవాలు ఎంతో ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ ఉత్సవాల సందర్భంగా ముందుగా అమ్మవారికి ప్రతి ఏటా కోడుమూరు పంచాయతీ పాలక వర్గం చీర సారా సమర్పించడం సంప్రదాయకంగా వస్తున్న విషయం తెలిసిందే. అందుకే నేటి నుంచి ప్రారంభం అయిన జాతర ఉత్సవాల ప్రారంభం సందర్భంగా పంచాయతీ పాలక వర్గంతో పాటు తెలుగు దేశం పార్టీ శ్రేణులు ,ప్రజలు అంతా స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి పట్టణ పురవీధుల గుండా ప్రదర ్శనగా దప్పువాయిద్యాలతో అమ్మవారి సన్నిధికి చేరుకొని పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కోట్లతో పూజా కార్యక్రమాలను చేయించారు. ఈ కార్యక్రమంలో భూమాత రైతు సంఘం నాయకులు కె.మధుసూదనరెడ్డి, కోట్ల కౌశిక్‌రెడ్డి, టీడీపీ శ్రేణులు కె.హేమాద్రిరెడ్డి, సి.బి లత, కె.యి రాంబాబు, కె.యి మల్లికార్జున గౌడ్, గోపాల్ నాయుడు, ఎల్లప్ప, తిరుమలనాయుడు, బి.రాముడు, ఆంధ్రయ్య, హమాలిరాజు, వ ఋనుస్వామి, ఆలయ కమిటి సభ్యులు కావా నాగరాజు, నాగప్ప, కావా మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



# బస్సు నడుపుతూ గుండెపోటుతో ఆర్టిసి డ్రైవరు మృతి



**కోవెలకుంట్ల, పిబ్రవరి 5, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల అర్టిసి డిపోకు చెందిన యండి గౌస్ (50) గుండె పోటుతో బస్సులోనే మృతి చెందాడు. వివరాలోకి వెల్లితే కోవెలకుంట్ల అర్టిసి డిపోలో డ్రైవరుగా పని చేస్తున్న ఇటీవలే ఉత్తమ డ్రైవరుగా అవార్డు పొందిన యండి గౌస్ అదివారము తెల్లవారుజామున గుండె పోటు రావడముతో బస్సులోనే మృతి చెందాడు. ఈయన శనివారము రాత్రి కొండసుంకేసల నైట్ డ్యూటి వెళ్లి రాత్రి అక్కడే నిద్ర చేసి ఉదయము 5గంటలకు కొండసుంకేసల నుండి కోవెలకుంట్ల తిరిగి వస్తుండగా మిక్కినేని పల్లె బస్ స్టాప్ వద్దకు రాగనే బస్సును అపాడు అ సమయంలో అయనకు గుండె పోటు రావడముతో సీటులోనే కుప్ప కూలి పోయాడు,. బస్సుఅపడము వల్ల అందు ఉన్న ప్రయాణిలకు సేఫ్ అయ్యారు. అదే నడస్తున్న సమయంలో అయితే అందులో ఎంద మంది ఉంటే అంత మందికి ఏమైఏదో

# మన ఊరు-మన వీధి లక్ష్యం సాధించేనా..!

- **ఎమ్మెల్యే శిల్పా సహాయ సహకారులు అందిస్తామన్నారు**
- **శుక్రవారం సచివాలయ సిబ్బంది అ వీధితో తిరుగుతారు**
- **ఈ కార్యక్రమంలో ప్రజలకు సచివాలయ సిబ్బంది సమన్వయం ఏర్పడుతుంది**
- **వీధిలో మౌళిక త్రాగు, పారిశుద్ధ్యం సమస్యలు ఉండవు**
- **ఈ కార్యక్రమం విజయం సాధించాలంటే ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకారం ఉండాలి**



వెలుగోడు, ఫిబ్రవరి5, ప్రభాతవార్త వెలుగోడు పట్టణంలో ఫిబ్రవరి3వ తేదిన ఎంపీడీఓ అమానుల్లా మన ఊరు-మన వీధి ఓ విన్నూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ప్రజలలో ఎంత వరకు వెళ్తొంది దాని లక్ష్యం ఎంత వరకు సాధిస్తుందో చూడాలి. ఈ విషయమై ఎంపీడీఓ అమానుల్లా ప్రభాతవార్తకు ఈ కార్యక్రమం గురించి వివరించారు. రాష్ట్రం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అది ప్రజలకు ఎందకు వరకు వివరిస్తున్నారో అలాగే ఇంకా ఏమైన సమస్యలు ఉన్నాయా తెలుసుకోవడానికి మన ఊరు- మన వీధి కార్యక్రమాన్ని నిర్వహిస్తే బాగుంటుందని అలోచన రావడం దానిని ఫిబ్రవరి 3వతేదిన అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం గురించి శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి దృష్టి తీసుకొని వెళ్లడం జరిగిందని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం జరిగిందని అయిన సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు వారంలో శుక్రవారం ఒక రోజు అ వీధికి వెళ్ళి అక్కడి సమస్యల తెలుసుకొని పరిష్కారిస్తారంటే చాలా సంతోషమని, తీవ్రమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం అమలు చేయండి తన, వైకాపా ప్రజప్రతినిధుల, నాయకుల సహాయ సహకారాలు ఉంటాయని చెప్పడం జరిగిందన్నారు. దీంతో మండలంలోని అన్ని సచివాలయ సిబ్బంది సమాచారం తెలిపి ప్రతి శుక్రవారం సచివాలయ పరిధినిలో ఓ వీధిని ఎంచుకొని వెళ్ళాలని ఈ నెలలో ఎన్ని వారాలు వస్తే ముందస్తు ప్రణాళికను తయారు చేసి ప్రతి నెల 1వతేదిన అందించాలని సూచించడం జరిగిందన్నారు. కార్యక్రమం శుక్రవారం కావడంతో అరోజు ప్రభుత్వ సెలవు ఉంటే గురు కాని శనివారం కాని నిర్వహించాలన్నారు. కార్యక్రమం రోజు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఎలాంటి సెలవు పెట్టరాదని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా వస్తే చాలా బాగుంటుందన్నారు. సచివాలయ సిబ్బంది అ వీధిలో ముందుగా త్రాగునీటి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. అనంతరం సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి, అర్హులకు సకాలం సంక్షేమ ఫథకాలు వస్తున్నాయా లేదా తెలుసుకోవాలి. వాలంటీర్లు సకాలంలో ప్రతి ఇంటికి వస్తున్నారలేదా తెలుసుకోవాలి. అలాగే సచివాలయ సిబ్బంది వివరాలను వారికి వివరించి ఏ అధికారి ఎలాంటి విధులు నిర్వహిస్తారో వారికి తెలపడం జరుగుతుం దన్నారు. దీని ద్వారా ప్రజలకు, సచివాలయ సిబ్బంది సమన్వయ ఏర్పడుతుందని ఏ సమస్యను ఎవరిని కలవాలని వారికి తెలుస్తుందన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే అక్కడే పరిష్కరించడం, పెద్ద సమస్యలు ఉంటే దానిని నమోదు చేసుకోని ఎంపీడీఓ దృష్టి తీసుకొని వస్తే తన స్థాయిలో ఉంటే పరిష్కరిస్తామని లేకుండ ఎమ్మెల్యే, జిల్లా అధికారుల దృష్టి తీసుకొని వెళ్ళి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లక్ష్యం సాధించాలంటే సచివాలయ సిబ్బందికి ప్రజలు సహకరించాలన్నారు. సిబ్బందికి సమస్యలను సానుకులవాతావరణంలో వివరించినప్పుడు దాని పరిష్కారం త్వరగా అవుతుందన్నారు. మీ వీధికి వస్తుంది ఉద్యోగులు అని తెలుసుకొని మీ సమస్యను పూర్తిగా వివరిస్తే దాని పరిష్కారానికి చాలా సులువు ఉంటుందన్నారు. వెలుగోడు మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు నాయకులు అందరి సహకారం ఉంటే సమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దవచ్చాన్నారు. ఈ కార్యక్రమం ఎంత వరకు లక్ష్యం సాధిస్తుందో కాలామై నిర్ణయిస్తుందన్నారు. వెలుగోడు ఎంపీడీఓ అలోచనలను సచివాలయ సిబ్బంది ప్రజలలో ఏ విధంగా తీసుకెళ్ళి లక్ష్యం నేరవేరుస్తారో చూడాలి.

# కైప గ్రామంలో నగదు,బంగారం చోరీ..



**బనగానపల్లె, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:** మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల కైప గ్రామంలో ఓ ఇంట్లో నగదు, బంగారం చోరీకి గురైనట్లు నందివర్గం పోలీసులు ఆదివారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన షేక్ బాషా భార్య పొలం పనికి వెళ్లగా, వ్యక్తిగత పని నిమిత్తం షేక్‌బాషా ఉదయం 8గంటలకు బనగానపల్లెకు వెళ్లాడన్నారు. షేక్ బాషా పని ముగించుకుని 9.30గంటలకు ఇంటికి చేరుకుని ఇంటి తాళం తీస లోపలికి వెళ్లి చూడగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఇంటి వెనుకవైపు నుండి గూటి బండను పగలగొట్టి ఇంట్లో ఉన్న ట్రంకు పెట్టె తాళం పగులగొట్టి అందులో ఉన్న ఆరున్నర తులాల బంగారం మరియు రూ.10వేల నగదు దొంగిలించుకుపోయారని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# శ్రీ.శ్రీ.శ్రీ.చౌడేశ్వరిదేవి జ్యోతుల మహోత్సవంలో ఎమ్మెల్యే సందడి



**నందికొట్కూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** పట్టణంలో వెలసిన శ్రీ.శ్రీ.శ్రీ.చౌడేశ్వరీదేవి అమ్మవారి జ్యోతుల మహోత్సవం వేడుకలు తొగట వీరక్షత్రియుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. అమ్మవారికి గంగాపూజ కార్యక్రమం అనంతరం ఆదివారం తెల్లవారుజామున 2.45 శుభపుష్క రాంశం నందు జ్యోతులు కీ.శే.పూజారి మద్దయ్య ఇంటి నుండి ప్రత్యేక పూజలు అనంతరం 76 జ్యోతులు ప్రారంభ మయ్యాయి. పట్టణ పురవీధుల గుండా ప్రత్యేక అలంకా రంలో దీపాల కాంతిలో భక్తుల నృత్యాలతో జ్యోతులు దేవాలయం వరకు కొనసాగాయి. ఈ మహోత్స కార్యక్రమ ంలో రాత్రి పాల్గొన్న ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని ధర్శించుకొని పూజలు చేసి తీర్థప్రసా దాలు అందుకున్నారు. అనంతరం వేడుకలలో పాల్గొని కోలాటం ఆడుతు భక్తులతో కలిసి సందడి చేశారు. వేడుకలు సంధర్భంగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై ఎన్.వి. రమణ ఆధ్వర్యంలో గట్టి భంధోబస్తు ఏర్పాటు చేశారు. దేవాలయ కమిట గౌరవ అధ్య క్షులు కొప్పుల సత్యనారాయణ, అధ్యక్షులు కొరముట్ల రవీంద్రబాబు, ఉపా ధ్యాక్షులు దేశెట్టి శ్రీనువాసులు, ప్రధాన కార్యదర్శి పాణ్యం వేణుగోపాల్, కోశాధికారి పూజారి బాబు పాల్గొన్నారు.

# కొలిచేవారికి కొంగుబంగారంగా.. శ్రీ దస్తగరి స్వామి 267వ ఉరుసు

**- 7నుండి ఉరుసు ఉత్సవాలు ప్రారంభం**





**ఆస్పరి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** జిల్లాలో ప్రసిద్ద పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శ్రీ దస్తగరి స్వామి కొలిచేవారికి కొంగుబంగారంగా విరాజిల్లుతూ ఉరుసు ఉత్సవాలు ప్రతి ఏడాది ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుపుకుంటారు. అయితే ఈ ఉరుసు ఉత్సవం కులమతాలకు అతీతంగా నాటి నుండి నేటివరకు భక్తులు కోరిన కోర్కెలు తీర్చుకుంటూ ఇలవేల్పుగా దస్తగిరిస్వామి వెలు గొందుతున్నారు. ప్రతి ఏడాది మాఘమాసంలో ఈ ఉరుసు ఉత్సవాలు నిర్వహించుకుంటారు. ఈ ఉరుసు ఉత్సవాలు ఈ నెల 7నుండి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, కృష్ణమూర్తి, నర్సి రెడ్డి, వెంకటరామయ్య, దర్గా వంశీకులు సత్తార్ సాహెబ్, రోషన్ పీరా సాహెబ్, హఫీజ్ రహంతుల్లా సాహెబ్, మహమ్మద్ హుస్సేన్ సాహెబ్, దాదాపీరా సాహెబ్, షంషుద్దీన్ సాహెబ్‌లు ఆదివారం విలేకర్లకు తెలిపారు. ఈ ఉరుసు ఉత్సవాల కార్యక్రమాలు ఇలా వున్నాయి. 7న మంగళవారం గంధం రోజు దర్గాలో స్వామి వారి వంశీకులు ఇంటి నుండి అశ్వంపై గంధం తీసుకుని గ్రామపెద్దల సమక్షంలో దర్గా చేరుకుంటారు. 8న బుధవారం ఉరుసును పురస్కరించుకుని రాత్రి గ్రామపెద్దల సమక్షంలో భక్తరసములతో కూడిన పూజలు నిర్వహిస్తారు. ముందుగా దర్గాలో స్వామి వారి మసీదును ప్రత్యేక పూలతో అలంకరించి పూజలు నిర్వహిస్తారు. 9న గురువారం జియారత్‌తో దర్గాలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. దస్తగిరి స్వామి ఉరుసు ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మూడురోజుల పాటు జరిగే ఉరుసు ఉత్సవాలకు స్వామి వారి దర్గాను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ ఉరుసు కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుంటారు. ఉరుసు ఉత్సవాల్లో గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఆస్పరి ఎస్‌ఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. అలాగే ఉరుసుకు వెళ్లే భక్తులకు ఆదోని-ఎమ్మిగనూరు-కర్నూలు ఆర్టీసి డిపోల నుండి ఆయా డిపో మేనేజర్లు ప్రత్యేక బస్సులు నడపాలని గ్రామపెద్దలు కోరారు.

# రానున్న ఎన్నికల కోసం సైనికుల్లా సిద్ధం కావాలి

**- నియోజకవర్గ పరిశీలకుడు, మాజీ జడ్‌పి చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి**

**ఆలూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల కోసం నూతనంగా ఎంపికైన గృహసారథులు, జగనన్న సచివాలయ కన్వినర్లు సైనికుల్లా సిద్ధం కావాలని నియోజకవర్గ పరిశీలకుడు, మాజీ జడ్‌పి చైర్మన్ వెంకటసుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాలు నందు హొలహర్వి, హొళగుంద మండలాలకు సంబంధించిన నూతనంగా ఎంపిక కాబడిన గృహసారథులు, జగనన్న సచివాలయ కన్వినర్లు, వాలంటరీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ముఖ్యఅతిథులుగా హాజరైన ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు మాట్లాడుతూ సిఎం జగన్ మూడున్నరేళ్ల సుపరిపాలనలో రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రజల కోసం సిఎం జగన్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన ప్రతిఒక్కరి గడప వద్దకే అందచేస్తున్నారన్నారు. గృహ సారథులు, జగనన్న సచివలయ కన్వినర్లు, వాలంటరీలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హొళగుంద సింగిల్‌విండో చైర్మన్ వందవాగిలి మల్లికార్జున, మండల కన్వినర్ షఫీవుల్లా, ఆలూరు మండల కన్వినర్ వీరేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుజ్జమ్మ బావ శేషప్ప, ఎంపిపి నూర్జహాన్ తనయుడు ఈసా, బోర్డు అడ్వైజరింగ్ చైర్మన్ ఇంగళదహాల్ మల్లికార్జున, మాజీ జడ్‌పి చైర్మన్ రామ్‌భీమ్‌నాయుడు, సీనియర్ నాయకులు కమ్మరచేడు మల్లికార్జునరెడ్డి, హాలహర్వి జడ్‌పిటిసి లింగప్ప, లక్ష్మన్న ,రెండు మండలాల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్టీఎస్ అవగాహన సదస్సు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బీసీ



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బనగానపల్లె పట్టణంలోని స్థానిక జీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆర్టీఎస్ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కాటసాని రామిరెడ్డికి రెండుసార్లు, తనకు ఒకసారి అవకావం ఇచ్చిన బనగానపల్లెలో ఉన్న పేదలకు ఇళ్ల స్థలాల కోసం మంచి ప్రాంతంలోని భూమిని ఎంత ఖర్చయినా సరే ఇరువురం కలిసి కొనుగోలు చేసి దానిని పేదలకు పంపిణీ చేద్దామని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బనగానపల్లె నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ప్రజలందరికి తెలుసునని బీసీ పేర్కొన్నారు. అదే విధంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తన సొంత నిధులతో మినరల్ వాటర్‌పా ్లంట్లను నెలకొల్పినట్లు ఆయన గుర్తు చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం, ప్రభుత్వ పెద్దలు ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. ఏది ఏమైనప్పటికి లోకేశ్ పాదయాత్రను విజయవంతం చేయడానికి కృషి చేస్తామన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అలాగే 2024 ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ది చెప్పడానికి సిద్దంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, గ్రామాల టీడీపీ నాయకులు, తెలుగుదేశం పార్ట్ి కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# వలస వెళ్లి.. మృత్యుఒడిలోకి...!

**- కూలీ పని చేస్తుండగా విద్యుత్ ప్రమాదానికి గురై మృతి**

**కౌతాళం, ఫిబ్రవరి05, ప్రభాతవార్త ;** బతుకుదెరువు కోసం బెంగళూరుకు వెళ్లిన ఓ యువకుడిని మృత్యువు విద్యుత్ ప్రమాదంలో కబళించింది. వివరాల్లోకి వెళితే....... మండలంలోని లింగాలదిన్నె గ్రామానికి చెందిన రాఘవేంద్ర(25) బెంగళూరుకు వలస వెళ్లాడు. అక్కడ పని చేస్తుండగా కరెంట్ షాక్‌కు గురై మృతిచెందాడు. మృతుడికి వివాహమై ఎనిమిది నెలలు అయ్యింది. వలస వెళ్లిన రెండు వారాలు దాటకముందే రాఘవేంద్ర మృత్యువాత పడడంతో కుటుంబ సభ్యులు బోరుమని విలపించారు. గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.



# తెలుగు దేశం పార్టి చేస్తున్న దుస్ ప్రచారాలను తిప్పికొట్టండి



**కోవెలకుంట్ల, పిబ్రవరి 5, ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వంపై తెలుగు దేశం పార్టి చేస్తున్న దుస్ ప్రచారమును గృహసా రథులు కన్వినర్లు తిప్పి కొట్టాలని మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి పిలుపు నిచ్చారు. అదివారము కోవెలకుంట్ల పట్టణంలోని వీరభద్ర ఫంక్షన్ హాలు నందు యంయల్ఎ కాటసాని అద్వర్యంలో నిర్వహించిన గృహసారథుల పచిరచయ కార్యక్రమంలో మాజీ మంత్రి పాల్గొన ్నారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేషపెట్టి వాటిని ప్రజలకు నేరుగా అందిపస్తుంటే తెలుగు దేశం నాయకులు తప్పుడు ప్రచారము చేస్తున్నారని అందుకు గృహసారథులు వాటిని తిప్పి కొట్టాలని పిలుపు నిచా ్చయరు. అలాగే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసుకోవడానికి ఎల్లో మీడియా నానా తంటాలుపడుతుందని అరోపించారు. ప్రస్తుతము తెలుగు దేశం పార్టి అంసశయ్యపై ఉందని చెప్పారు. నాడు డిల్లీ గద్దెను ఎదిరించి ప్రజలోకి వచ్చిన నాయకుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట కోసం ఎందాకైన వెళ్లె నాయకుడని చెప్పారు. నాడు రైతులకు ఉచిత విద్యుత్ సాద్యాము కాదని బాబు అంటే సర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి దానినిక అమలు చేశాడని చెప్పారు. కరోనా కష్టకాలంట హైదరాబాదులో తలదాచుకున్న బాబు నీవా రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి అలోచించేది. చెప్పేది. రాయలసీమ ప్రాంతవాసి అయిఉండి కూడా సీమ ప్రాంతానికి ఏ నాడు కూడా న్యాయం చేయ్యలేనేఉ వాడిని నీవు సీమ గురించి మాట్లాడుతున్నావని చెప్పారు. నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి యస్అర్‌బి కాలువకు శ్రీశైలం రిజర్వాయరునుంచి 854 అడుగులకే నీటిని విడుదల చేయించాడని చెప్పారు. అలాగే గాలేరు, నగిరి జలయజ్ఞదాత అని చెప్పారు. ఈకార్యక్రమంలం యంయల్‌సి అభ్యర్థిని రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

# మాదిగల సమస్యలు మల్లన్నకు విన్నవించుకున్నాము




**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి05, ప్రభాతవార్త** ద్వాదశ జ్యోగిర్లింగ క్షేత్రమైన ఆ శ్రీశైలం మల్లికార్జున స్వామి వారికి మాదిగలకు ఉన ్న సమస్యలను విన్నవించుకోవడం జరిగిందని గుంటూరు జిల్లా వైసిపి అధ్యక్షులు, ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ వ్యాక్యనించారు. కాగా ఆదివారంనాడు శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్న అనంతరం ఆలయం వెలుపల విలేఖర్లతో మాట్లడారు. శ్రీశైల మల్లికార్జునుని సన్నిదిలో ఈ రోజు మాదిగ జాతి యొక్క బాదలు, గాదలను విన్నవించు కోవడం జరిగిందని చెప్పారు. మల్లికార్జునుని దయవల్ల మా సమాజానికి అన్నదానం సత్రంకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి సహకారంతో అన్నదాన సత్రంకు స్థలంను మంజూరు చేసినందుకు ప్రత్యేకమైన దన్యవాదములు తెలియ పరచడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క సత్రం ద్వారా ఇక్కడ మా యొక్క దళితలు, పేదలు, బలహీన వర్గాలకు సంబందించిన విధ్యార్థులకు వేద విధ్యను నేరి ్పంచేందుకు కూడా అలోచన చేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా ముఖ్యంగా ఇప్పటికే వేద విధ్యను అబ్యాసించిన మా మాదిగ పూజరులను వేద విధ్యను నేర్పించేందుకు ఉపాధ్యాయులుగా నియమిస్తే మాకు కూడా మంచి గౌరవం లబిసు ్తందని పేర్కన్నారు. త్వరలోనే శ్రీశైలంలో, కోట్టప్పకొండలో కూడా అన్న దాన సత్రాలను మాదిగ సమాజానికి అందించేందుకు ప్రణాళికలను రూపొ ందిం చడం జరుగుతుందని వివరించారు. శ్రీశైలంలో మాదిగజాతికి 50 సెంట్ల స్థలం మంజూరు అయిందని త్వరలోనే సత్రం నిర్మాణానికి అందరితో కలిపి జూమ్ మీటింగు ఏర్పాటు చేసుకోని అందరి సలహాలు, సూచనలతో ముందుకుపోవడం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా ఎస్‌సిలకు సంబందించి మాదిగలు ఇంకా వెనుకబడి ఉన్నారు కాబట్టి రిజర్వేషన్‌లోనే కాకుండా జనరల్‌లో కూడా టికెట్స్‌ను కేటాయించి అబివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కొరడం జరుగుతుందని అన్నారు. తదుపరి మాదిగల అన్నదాన సత్రం స్థలం కేటాయింపుపై శ్రీశైలందేవస్థానం ఈఓ ఎస్.లవన్నతో చర్చి ్ంచారు. అనంతరం వారితో కలసి స్థల పరిశీలన కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్రం బొయినపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్, తెలుగుదేశం నాయకులు ముప్పిడి రాములు, ఎర్రగొండపాలేం బిజెపి ఇన్‌చార్జ్ ఏనుమోలు నాగేశ్వరరావు, మాదిగ అన్నదాన సత్రం ఉపాధ్యక్షులు దర్శనపు శ్రీనివాస్, న్యాయవాది బాలస్వామి, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రకాశ్, అయ్యప్పరెడ్డి పారిశ్రామికవేత్త, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.